నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 12, డిసెంబర్ 2024 | పేజీలు: 04



# ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట

- తొర్రూరు సీఎం కప్ క్రీడలు ప్రారంభించిన
- మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి

తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 11: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నాడని, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, తొర్రూరు మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో తహసిల్దార్ శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, తొర్రూరు ఎస్సై ఉపేందర్‌లతో కలిసి సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రీడలను నిర్వహిస్తుందన్నారు. క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఉత్సాహానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ,సీనియర్ క్రీడాకారుడు ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ,ఎస్ జీఎఫ్ఐ తొర్రూరు జోన్ సెక్రెటరీ ప్రవీణ్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వినయ్, పీఈటీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# వరంగల్‌పై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వరంగల్, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 11: నగర అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇటీవల వరంగల్ పర్యటనలో కూడా నగరాన్ని ఎలా అభివృద్ధి చేయాలి అన్న అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి. అధికారులతో సమీక్షలు నిర్వహించారని చెప్పారు. దాంతో పాటుగానే అక్కడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అనేక హామీలు ఇచ్చారని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని వరంగల్ నగర అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని అధికారు మిగతా 2లో..

# టీచర్స్ క్లబ్ సేవలు అభినందనీయం

## మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్‌రెడ్డి



తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 11: టీచర్స్ క్లబ్ సేవలు అభినందనీయం అన్ని మహబూబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి అన్నారు. టీచర్స్ క్లబ్ తొర్రూర్ టీచర్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ అధ్యక్షతన బుధవారం చర్లపాలెం ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవీందర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. జడ్.పి.హెచ్.ఎస్ మిగతా 2లో..



# వరంగల్‌పై స్పెషల్ ఫోకస్..



(మొదటిపేజీ తరువాయి..)

లను ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా మంత్రులు కొండా సురేఖ, ముఖ్య మంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా వరంగల్ నగర అభివృద్ధి, ఐఆర్ఆర్, ఓఆర్ఆర్, భద్రకాళి చెరువు, విమానాశ్రయం తదితర అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతి ప్రాజెక్టు కు సంబంధించిన డీపీఆర్‌లను త్వరితగతిన తయారు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వరంగల్ నగరంలో నిర్మించే రింగ్ రోడ్డు జాతీయ రహదారులకు కనెక్టివిటీ ఉండేలా చూడాలని, ఈ ప్రాజెక్టుకు భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టా లని సూచించారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అవసర మైన భూసేకరణను యుద్ధప్రాతిపదికన భద్రకాళి చెరువు శుద్దీకరణపనులను వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రాధాన్యత క్రమంలో పనులను చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



## శ్రీ శ్రీ పబ్బతి ఆంజనేయస్వామిని దర్శించుకున్న

# ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్. భరత్)–డిసెంబర్ 11:

నల్లమల్ల ప్రాంతంలో నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలం మద్దిమడుగులో వెలి సినటువంటి శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి మద్దిమడుగు బ్రహ్మోత్సవాలు బుధవారం నుండి ప్రారంభోత్సవ సందర్భంగా అచ్చం పేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శ్రీ శ్రీ పబ్బతి ఆంజ నేయస్వామిని దర్శించుకోని శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి, శివలింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. అనం తరం బ్రహ్మోత్సవాలు ఉన్నందువలన బుధ వారం రోజు అక్కడికి వెళ్లే అక్కడకు వచ్చే భక్తుల కోసం చేసిన ఏర్పాట్లు సౌకర్యాలను పరిశీలించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దేవ దాయ శాఖ అధికారులకు దేవస్థాన సిబ్బం దికి పాలకమండలి సభ్యులకు తెలియజేయ డం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీమద్ది మడుగు ఆంజనేయ స్వామి దేవస్థానం



పాలకమండలి చైర్మన్ దేశవత్ రాములు నాయక్, ఆలయ పురోహితులు వీరయ్య, కార్యనిర్వాణాధికారి రంగాచారి, పదర మం డల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామలింగ య్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు అంత టి మల్లేష్, నాగర్ కర్నూల్ ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు సంతోష్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు హనుమంతు నాయక్, నాగులు నాయక్,పదర మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, మన్ననూర్ ఎంపీటీసీ శ్రీను, అచ్చంపేట టౌన్ ప్రెసిడెంట్ కటకం రఘురాం, అచ్చంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటయ్య, చందు నాయక్, బంజారా బాబోజీలు పాల్గొన్నారు.

# తొర్రూర్ టీచర్స్ క్లబ్ అభినందనీయం



(మొదటిపేజీ తరువాయి..)

చెర్లపాలెం ఉన్నత పాఠశాల విద్యా ర్థులకు స్టడీ మెటీరియల్,ఎగ్జామ్ మెటీరియ ల్, స్నాక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మ హబూబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీం దర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తొర్రూర్ టీచర్స్ క్లబ్ వారు ప్రభుత్వ పాఠ శాలలో ఉత్తమ ఫలితాల సాధనకై పదో తర గతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిం చడం అభినందనీయమని,మంచి లక్ష్యాన్ని ఎన్నుకొని టీచర్స్ క్లబ్ పనిచేస్తున్నందుకు అభినందించడం జరిగింది. స్టడీ మెటీరి యల్ ఉపయోగించుకొని విద్యా ర్థులు పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలి తాలు సాధించాలని విద్యార్థులు చదువు మీద శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలు రావాలని టెన్త్ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన పరచ డం జరిగింది. పదో తరగతి విద్యార్థులు బె స్ట్ ప్రాక్టీస్ కింద పాఠశాలకు గైర్హాజరు కా కుండా ఉపాధ్యాయులు చూడా లని, పదోత రగతి విద్యార్థులను విద్యార్థులను ఉపాధ్యా యులు అందరూ దత్తత తీసుకోనీ వారి మీ ద ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్ర మాన్ని ఉద్దేశించి క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ సూరం ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. వి ద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎద గాలని విద్య నేర్పిన గురు వులకు కనిపిం చిన తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకు రావాలన్నారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ మాట్లాడు తూ.. టీచర్స్ క్లబ్ సేవే మార్గం సేవే లక్ష్యం తో పనిచేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతిలో ఉత్తమ ఫలితాల సాధన కోసం టీచర్స్ క్లబ్ విద్యార్థు లకు ఆల్ ఇన్ వన్ అందజేస్తుందని, విద్యా ర్థులు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్‌ను ఉపయోగించుకుని మంచి ఫలితాలు సాధిం చాలన్నారు. లయ న్స్ ఎఫ్ డబ్ల్యూ సి జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ వేలూరి శారద మాట్లా డుతూ..పదో తరగతి విద్యార్థులకు ఉత్తమ ఫలితాల సాధన కోసం విలువైన సలహాలు సూచనలు అందించి, విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయిలో స్థి రపడాలని కోరా రు. స్థానిక పాఠశాల ప్రధా నోపాధ్యాయు లు, తొర్రూరు మండల విద్యా శాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులకు టీచర్స్ క్లబ్ వారు స్టడీ మెటీరియల్ ఇవ్వడం అభినందనీయ మని, టీచర్స్ క్లబ్ వారు మా పాఠశాలను ఎంచు కోవడం సంతోషంగా ఉందని, టీచర్స్ క్లబ్ వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నా రు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్పర్సన్ రేగురి శ్రీదేవి, క్లబ్ కార్యదర్శి వెలిదే సురేష్ కుమార్, క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ రాయిపెల్లి యాకయ్య, టీచర్స్ క్లబ్ ప్రతినిధులు తోట రమేష్, ఉపాధ్యాయులు జయపాల్ రెడ్డి ,యాకూబ్, స్వర్ణలత కవిత పాల్గొన్నారు.

# అక్రమ ఇండ్లు కూల్చివేత సభబే

## – యువజన కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ చత్రు నాయక్

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్. భరత్)–డిసెంబర్ 11:

దోమలపంటలో అక్రమంగా నిర్మాణం చేపట్టిన వారు గత కొద్ది రోజుల క్రితం గ్రామపంచాయతీ వారు నోటీసులు ఇవ్వడంతో జరిగింది కొంతమంది వ్యక్తులు కోర్టును ఆశ్రయించారు నవంబర్ 25వ తారీఖు నాడు వరకు కోర్టు కూల్చకూడదు అని స్టే విధించిన విషయం తెలిసిందే ఆ తర్వాత వాయిదా డిసెంబర్ 9వ తారీకు కోర్టులో పిపి వాదనలు విన్న కోర్టు గ్రామపంచాయతీకి అధికారాలను కల్పించడంతో గ్రామపంచాయతీ అధికారాలు తగిన చర్యలు తీసుకుని అక్రమ కట్టడాలను తొలగించడం జరిగింది. కోర్టుకు వెళ్లిన వ్యక్తులకు నిజా నిజాలు తెలుసు ఇందులో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణకు ఇలాంటి సంబంధం లేదు రాజకీయ ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ నాయకులు నిందలు వేస్తున్నారు తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం స్థానిక మాజీ ఎంపీటీసీ బెజ్జం మల్లికార్జునరావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ చత్రు నాయక్ తో కలిసి ఈ సమావేశంలో పేర్కొన్నారు. నోటీసులు ఇచ్చింది గ్రామ కార్యదర్శి ,ఎంపిఈఓ సంబంధిత అధికారులను చట్టపరంగా కోర్టు పరిధిలో ఉన్న పీపీ గారి ఆదేశాల మేరకు అక్రమ కట్టడాలను తొలగించడం జరిగింది ఇందులో ఎలాంటి రాజకీయం లేదని రాజకీయ నాయకులను లాగాలని బుడదల్లాలని చేస్తున్న ఆరోపణలకు సరైన సమాధానం చెప్తారని అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే తగిన పరిణామాలు ఉంటాయి.

## శాసన సభ్యులకు ఓరియంటేషన్ కార్యక్రమంలో

# పాల్గొన్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి


హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)–డిసెంబర్ 11:

జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో శాసన సభ్యులకు జరిగిన ఓరియంటేషన్ కార్యక్రమంలో సహచర సభ్యులతో కలిసి పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాలొగొన్నారు.



# డాక్టర్ సోమశేఖర్ కు 'భారత సేవారత్న' పురస్కారం





తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 11

వైద్యరంగంలో చేసిన విశేష సేవలకు గాను తొర్రూరు వాసి, ప్రముఖ వైద్యుడు డాక్టర్ జిలుకర సోమ శేఖర్ కు అరుదైన గౌరవం దక్కింది. సోమశేఖర్ వైద్యరంగంలో చేసిన విశేష కృషికి గుర్తింపుగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఫర్ సోషల్ జస్టిస్ సంస్థ 'భారత సేవా రత్న' పురస్కారాన్ని ప్రధానం చేసింది. తాజాగా హనుమకొండ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్మన్ జి. శ్రీనివాసరావు సోమశేఖర్ కు పురస్కారాన్ని అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచడం, కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి వైద్యం అందించడం, ఆరోగ్యశ్రీ చికిత్స లు, క్లిష్టమైన ఆపరేషన్లను విజయవంతం చేయడంలో సోమశేఖర్ కు మంచి పేరు ఉంది. పేద ప్రజలపై ఆయనకున్న ప్రేమ, సేవ చేయాలనే ప్రగాఢ వాంఛ, జీవనయానం ఎందరికో ఆదర్శప్రాయం. బడుగు జీవులు, చుట్టూ ఉన్న గ్రామీణ, పట్టణ ప్రాంత పేదలు వైద్యం కోసం డాక్టర్ సోమశేఖర్ నే ఆశ్రయిస్తుంటారు. సాధారణ జీవితం గడిపే ఈయనకు భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. మురికివాడలో వైద్య సేవలు అందించినందుకు గాను గతంలో కేంద్ర ప్రభుత్వం నుంచి భారత జ్యోతి పురస్కారం, ప్రభుత్వం తరఫున కలెక్టర్ల చేతుల మీదుగా పురస్కారాలు, పలు సంస్థల నుంచి అవార్డులు అందుకున్నారు. ప్రస్తుతం ఆయన హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి వైద్యునిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ... పేద కుటుంబం నుంచి కష్టపడి వైద్యునిగా ఎదిగానని, ఈ పురస్కారం తన బాధ్యతను పెంచిందని, పేదలకు వీలైనంత మేర వైద్య సేవలు అందిస్తూనే ఉంటానని తెలిపారు.



## రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా చామ అను కిరణ్ రెడ్డి

పెద్ద అంబర్పేట్ (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 11

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న చామ అను కిరణ్ రెడ్డి రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా నియమితులయ్యారు, గతంలో నియోజకవర్గ ఎలెక్టెడ్ వైస్ ప్రెసిడెంట్ గా ఉండి వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియామకమై పలు పలు విధాలుగా సేవలు అందించిన చామ కిరణ్ రెడ్డిని జిల్లా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులందరూ కలిసి కార్యదర్శిగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా చామ అను కిరణ్ రెడ్డి మాట్లాడుతూ నా సేవకు తగిన ఫలితం అందిందని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ నా బాధ్యత మరింత పెరిగిందని మున్ముందు ఇంకా కార్యక్రమాలు ముమ్మరం చేస్తూ పార్టీ ఎదుగుదలకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు, నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని చెప్పారు.



## ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట

### తొర్రూరు సీఎం కప్ క్రీడలు ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 11

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నాడని ,తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి , తొర్రూరు మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్యలు అన్నారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో తహసిల్దార్ శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,తొర్రూరు ఎస్సై ఉపేందర్ లతో కలిసి సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రీడలను నిర్వహిస్తుందన్నారు. క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఉత్సాహానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య,శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ,సీనియర్ క్రీడాకారుడు ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ,ఎస్ జిఎఫ్ఐ తొర్రూరు జోన్ సెక్రెటరీ ప్రవీణ్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వినయ్, పీఈటీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకోవాలి

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 11

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రగతి సేవా సమితి క్లస్టర్ ఇంచార్జ్ చెడుపాక వెంకన్న అన్నారు. ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ....ఆర్థిక అక్షరాస్యత కష్టపడి సంపాదించిన వాటికి విలువను, గుర్తింపును తీసుకవస్తుందన్నా రు. భవిష్యత్ ప్రణాళికలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రతి వ్యక్తి లింగ బేధం లేకుండా వయసు సంబంధం లేకుండా , దుబార ఖర్చులు తగ్గించుకొని పొదుపు



చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, కొనియాడారు, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆర్థిక అసమానత తొలిగి పోతాయన్నారు.ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సమితి మండల కో ఆర్డినేటర్ ఇండ్ల వెంకటేశ్వర్లు, విలేజి కోఆర్డినేటర్లు దేశబోయిన యాకలక్ష్మి, బంగారి రాము, ఈదునూరి ప్రసాద్, వేల్పుల యాకన్న లు పాల్గొన్నారు.

## మీడియా పై దాడి చేసిన మోహన్ బాబు ను అరెస్ట్ చేయాలి

### జర్నలిస్ట్ సంఘాల డిమాండ్

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్ )డిసెంబర్ 11

ప్రముఖ నటుడు మంచు మోహన్ బాబు తన కుటుంబం లో జరిగిన తగాదా వ్యవహారం లో వార్త కవరేజ్ కు వెళ్లిన ఒక ఛానల్ విలేకరి పై ప్రత్యక్ష దాడికి పాల్పడిన నటుడు మోహన్ బాబు ను తక్షణమే అరెస్ట్ చేయాలనికోరుతూ తొర్రూర్ పట్టణం లో అమర వీరుల స్తూపం సెంటర్ వద్ద పట్టణం లోని పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ లు నల్ల రిబ్బన్ ధరించి నిరసన తెలిపారు. టి యూ డబ్ల్యూ జే (ఐ జే యూ )జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్, జిల్లా జర్నలిస్ట్ నాయకులు నాగపూరి అశోక్, దేవరకొండ కృష్ణప్రసాద్,వినోద్ రెడ్డి పంతం



సురేందర్ లు మాట్లాడుతూ ఇటీవల జర్నలిస్ట్ లపై ఎదో కారణం తో దాడులు జరుగుతున్నాయని, దీనితో జర్నలిస్ట్ లకు రక్షణ కరువైందని, రక్షణ చట్టం తీసుకురావాలన్నారు.జర్నలిస్ట్ లు ప్రజాస్వామ్యం లో,ప్రజలకు ప్రభుత్వాలకు వారధులని, అలాంటి వారిపై ఒక సెలబ్రేటీ దాడికి పాల్పటం పట్ల ప్రతి ఒక్కరు ఖండించి జర్నలిస్ట్ లకు మద్దతుగా నిలబడా లన్నారు. ఈ కార్యక్రమం లో మీడియా, ప్రింట్ జర్నలిస్ట్ లు బిజ్జాల వెంకట్ రమణ,ఇమ్మడి రాంబాబు, నారాయణ రాజు,బందు శ్రీధర్,సంతోష్, శ్రీకాంత్, కిరణ్ సాంబాశివ, సిరికొండ విక్రమ్,ఎండి అమిర్,మహేష్,రామకృష్ణ,శంకర్ పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలి

### -ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి జిల్లాలో విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి ఎలక్ట్రిసిటీ డిఈఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొని పలు సూచనలు చేశారు. ప్రజలు,రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని విద్యుత్ శాఖ డిఈఈ సుదర్శన్ ను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను విద్యుత్ అధికారులు సకాలంలో స్పందించి సత్వరమే పరిష్కరించాలని సూచించారు. అవసరమైనచోట విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడం ద్వారా లో వోల్టేజ్ విద్యుత్ అంతరాయాలను అధిగమించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు..

# సెల్ ఫోన్, బంగారు ఆభరణాల దొంగతనాల పట్ల ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) డిసెంబర్ 11**



ప్రయాణికులు బస్సు ఎక్కే సమయంలో దిగే సమయంలో సెల్ ఫోన్, బంగారు ఆభరణాల దొంగతనాల పట్ల ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి అని మోమిన్ పేట పోలీసు సిబ్బంది సూచనలు తెలుపునైనది. వికారాబాద్ జిల్లా మోమిన్ పేట %=ుజ% బస్టాండ్ లో బుధవారం నాడు మోమిన్ పేట పోలీస్ స్టేషన్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుండరీకము మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు ప్రయాణికులు బస్సు ఎక్కే సమయంలో దిగే సమయంలో సెల్ ఫోన్, బంగారు ఆభరణాల దొంగతనాల పట్ల ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి అని, మరియు మహిళలు ఆటోలో ఒంటరిగా ప్రయాణించవద్దు. మరియు తెలువని వారి ఆటోలో ఎక్కకూడదు. మరియు ఆడవారు పొలాలకు వెళ్లే సమయంలో కూలికి వెళ్లే సమయంలో బంగారు నగలు ధరించవద్దు. మరియు మహిళలు ఒంటరిగా విలువైన వస్తువులు వేసుకొని వాకింగ్ అని వెళ్లరాదు. మరియు వివాహాలకు విందులకు వెళ్లే సమయంలో తమ తమ ఇండ్లలో తెలిసిన వారిని పడుకోబెట్టి వెళ్ళాలి, అంతే కానీ ఇళ్లకు తాళాలు వేసి వెళ్లకూడదు. ఇళ్లకు తాళాలు వేసిన ఇళ్లలోనే దొంగతనాలు జరుగుతాయి. నేటి ప్రస్తుతం సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల, ఆర్థిక నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, మరియు సైబర్ నేరాల లో డబ్బులు కోల్పోయినచో ఎక్కడ ఉన్నా కూడా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ (1930 ) కు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలపాలని సూచించినారు. మరియు ఆడవాళ్ళ ఫోటోలతో మరియు పోలీసు అధికారుల ఫోటోలతో వీడియో కాల్స్ వచ్చినచో వాటిని మాట్లాడవద్దు అని సూచించినారు. మరియు అపరిచిత వ్యక్తులకు ఆడవారు తమ వ్యక్తిగత ఫోన్ నెంబర్లు ఇవ్వవద్దని సూచించారు, బస్సులో ప్రయాణించే సమయంలో బంగారు ఆభరణాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని, ఆన్ లైను లోన్ ఇస్తామని, మీకు బహుమతులు వచ్చాయని వచ్చే ఫోన్ కాల్స్ వల్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు, స్మార్ట్ ఫోన్ల నుండి పిల్లలను దూరంగా ఉంచాలని సూచించినారు. మరియు మహిళలు గాని పురుషులు గాని ఆత్మహత్యలు చేసుకోకూడదు అని సూచించినారు. ఈ కార్యక్రమంలో మోమిన్‌పేట పోలీసు శిక్షణ మహిళా ఎస్సై శ్రీమతి మణిమాల, హెడ్ కానిస్టేబుల్ దత్తాత్రి , కానిస్టేబుల్ శ్రీశైలం లు పాల్గోన్నారు.



# రిజర్వాయర్ ల కింద భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందజేయాలి

### భారీ నీటిపారుదల శాఖ మంత్రికి విన్నవించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

బుద్ధారం రిజర్వాయర్, ఖిల్లా గణపురం గణపసముద్రంతో పాటు వివిధ కెనాళ్ళ కింద భూములు కోల్పోయిన రైతులకు తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి కోరారు. బుధవారం హైదరాబాద్ లోని జల సౌధలో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యేలు మెగా రెడ్డితోపాటు మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మరికొందరు ముఖ్యులు పాల్గొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రిజర్వాయర్ల కింద భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారిని వెంటనే ఆదుకునేందుకు తగిన నక్షపరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి విన్నవించారు. ఈ మేరకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్పందిస్తూ వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించే చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## కన్నుల పండుగగా ముత్యాలమ్మ ఆలయ ప్రాణ ప్రతిష్ట

### ప్రత్యేక పూజలు చేసిన మంత్రులు కొండ సురేఖ, పొన్నం, ఎమ్మెల్యే శ్రీ గణేష్.

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 11:**

కుమ్మరి గూడ లోని ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. పున ప్రతిష్ట కార్యక్రమానికి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ లు హాజరై ప్రత్యేక పూజలు హోమాలు చేశారు. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ లు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వేదమంత్రాలతో, శాంతి హోమాలతో శాస్త్రోక్తంగా అమ్మవారి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ ఆలయం వద్ద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.... భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని అమ్మవారి దేవాలయాన్ని ప్రభుత్వ ఖర్చుతో పునర్ నిర్మించడంతోపాటు విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చూసుకుంటూ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేయడం సంతోషంగా ఉందని అన్నారు. దేవాలయాల పరిరక్షణకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొంతమంది రాజకీయ లబ్ధి కోసం మత విద్వేషాలను రెచ్చగొట్టడం మానుకోవాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ చార్జీ కోట నిలిమ, స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఈటల

## బిజెపి నాయకుల ఫ్లెక్సీలు తొలగించడం సిగ్గుచేటు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 11:**



సికింద్రాబాద్ కుమ్మరిగూడ లోనే శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ... కొంతమంది దుర్మార్గులు హిందూ ధర్మానికి వ్యతిరేకంగా, హిందూ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ ఆలయం మీద దాడి చేయడం జరిగింది. ఈ ప్రాంత ప్రజలు వెంటాడి వాళ్లను పట్టుకొని పోలీసులకు అప్పగిస్తే చాలా రోజులపాటు నిమ్మకు నీరెత్తరట్టుగా ప్రభుత్వం వ్యవహరించింది. ఇక్కడ ప్రాంత ప్రజల మనోభావాలను పట్టించుకునే ప్రయత్నం చేయలేదు. ఈ ప్రాంతవాసులు అనేక రోజులుగా దీక్షలు చేసి పూజలు నిర్వహించి అపవిత్రమైన జాగాలో పవిత్రతను సంతరించుకునే ప్రయత్నం చేశారు. దాన్ని కూడా నిలవరించే ప్రయత్నం చేశారు. దానికి కూడా ప్రభుత్వం దిగి రాకపోతే ర్యాలీ నిర్వహించారు. ఆ ర్యాలీ మీద అకారణంగా దుర్మార్గంగా పోలీసులు రక్తాన్ని కళ్ళ చూశారు. అనేక మందిపై కేసులు పెట్టి, జైల్లో పెట్టారు. చివరికి ప్రభుత్వం దిగివచ్చి ఈ ఆలయాన్ని మళ్లీ పునః ప్రతిష్ట చేస్తామని చెప్పారు. ఈ గుడి మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం లోకి వస్తుంది, నేను ఇక్కడ ఎంపీగా ఉన్నాను. ఈ ప్రాంత ప్రజలు ఎవరు విశ్వాసాలకు తగ్గట్టుగా వారు బ్యానర్లు పెట్టుకున్నారు. ప్రభుత్వంలో ఉన్నవారు ఆదేశాలిచ్చి మున్సిపల్ అధికారుల చేత బ్యానర్లు చింపేసినట్టుగా తెలుస్తుంది. పిచ్చి వేషాలు వేసి ఇలాంటి చిల్లర పనులు చేస్తే ప్రజాక్షేత్రంలో మంచి జరగదు. ప్రజల విశ్వాసాలతో చెలగాటమాడుతున్నారు, ఇది చెల్లదుగాక చెల్లదు. అధికారం ఉందని, పోలీసులు ఉన్నారని ఇలాంటి వెకిలి ప్రయత్నాలు చేస్తే గతంలో ఇలాంటి పనులు చేసిన వారికి ఏ గుణపాఠం అయితే మిగిలిందో... అహంకారపూరితంగా ప్రజలకు మనోభావాలకు విరుద్ధమైన చర్యలు చేస్తే తప్పకుండా ఈ ప్రభుత్వం కూడా కాలగర్భంలో కలిసిపోతుందని హెచ్చరిస్తున్నాను. ఇంత సెన్సిటివ్ ఏరియాలో రెండు రోజుల క్రితమే ఇంటెలిజెన్స్ వ్యవస్థ మోహరించి కంటికి రెప్పలా చూసుకోవాలి కానీ ఇంత సెక్యూరిటీ మధ్యలో కూడా కళ్ళముందే బ్యానర్లు చింపారంటే మీ ఇంటలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తుంది. తక్షణమే బాధ్యులైన వారి మీద కేసులు పెట్టి శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొంత దీపిక నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్ రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు : రాహుల్ హెగ్డే

### పాల్గొన్న, ట్రాఫిక్ ఏసిపి జి.శంకర్ రాజ్, కంటోన్మెంట్ బోర్డు అధికారి ఎం. దేవేందర్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్11:**




గ్రేటర్ హైదరాబాద్ లో ట్రాఫిక్ కు అంతరాయం కలిగించేలా షాపులు ఏర్పాటు చేస్తే ఊరుకోబోమని ట్రాఫిక్ పోలీసులు తెలియ జేశారు. హైదరాబాద్ కమిషనర్ సి.వి ఆనంద్ ఆదేశాలతో హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ కమిషనర్ పి.విశ్వ ప్రసాద్,సూచనల మేరకు ట్రాఫిక్ డిసిపి బి.కె.రాహుల్ హెగ్డే,ఆదేశాలతో ఉత్తర మండలం ట్రాఫిక్ ఏసిపి జి.శంకర్ రాజ్ పరివేక్షణలో బుధవారం తిరుమలగిరి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎల్.మధుబాబు,తిరుమలగిరి ఇన్స్పెక్టర్ జె.నాగరాజ్, కంటోన్మెంట్ సానిటరీ సూపర్డెంట్ ఏం. దేవేందర్ ఆధ్వర్యంలో లాల్ బజార్ నుంచి తిరుమలగిరి ఫుట్బాల్ గ్రౌండ్ వరకు ప్రధాన రహదారిపై వెలసిన అక్రమ వ్యాపార దుకాణాలును కంటోన్మెంట్ అధికారులు,ట్రాఫిక్ పోలీసులు జేసిబి సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డిసిపి బి.కె రాహుల్ హెగ్డే మాట్లాడుతూ... రోడ్ల వెంబడి అక్రమ వ్యాపార దుకాణాల వల్ల వాహనదారులు,పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని, వాటివలన రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో జేసీబీ సహాయంతో వాటిని తొలగించిమన్నారు. ఫుట్ పాత్ లు, రోడ్లను ఆక్రమించి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ డిసిపి బి.కె రాహుల్ హెగ్డే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి, మారేడుపల్లి ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్లు పోతుల శ్రీధర్, పి. శ్రీకాంత్, కృష్ణ కాంత్, ఏఎస్ఐ జై కృష్ణ, కంటోన్మెంట్ బోర్డ్ వార్డ్ ఇంజనీర్ డి. రాజేశ్వరరావు, కంటోన్మెంట్ బోర్డ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అమిత్ కుమార్, చిరంజీవి, నరేష్, కంటోన్మెంట్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.